శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఈనెల 5న చంద్రబాబు జిల్లా పర్యటన



**నెల్లూరు ఆగస్టు 1, ప్రభాతవార్త-వైద్యం** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఈనెల 5న నెల్లూరు నగరానికి వస్తున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వెల్లడించారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. చంద్రబాబు పలువురు ఇన్ఫ్లుయన్సర్స్‌తో భేటీ కానున్నారన్నారు. చంద్రబాబు పర్యటన సందర్భంగా పలు నాయకులతో సోమిరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ఏర్పాట్లు, ప్రాంత పరిశీలన, తదితర అంశాలపై నాయకులకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, ఇంజనీర్లు, ప్రొఫెసర్లు, నీటిపారుదల ప్రాజెక్టులపై అవగాహన ఉననపఏన వ్యక్తులు, రైతులు, వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టుల అనుబంధ రంగాల్లో పనిచేస్తున్న ఎన్జీవోలు, బాగా చదువుకుని తటస్థంగా ఉన్న ప్రముఖులతో చంద్రబాబు సమావేశం నిర్వహిస్తారని సోమిరెడ్డి తెలిపారు. సమావేశంలో జిల్లాలోని ప్రతి నియోజకవర్గ నుంచి ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీమంత్రి తాళ్ళపాక రమేష్‌రెడ్డి, సూళ్ళూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ నెలవల సుబ్రమణ్యం, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొలంరెడ్డి దినేష్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంటు టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, టీడీపీ నాయకుడు గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకున్న ఇంటూరి నాగేశ్వరరావు



**ఉలవపాడు, ఆగస్టు1, ప్రభాతవార్త** ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో వైసీపీ నాయకులు అక్రమ మట్టి తవ్వకాలను నిరసిస్తూ గ్రామస్తులు చేపట్టిన నిరసన కార్యక్రమం సంఘీభావం తెలిపి మట్టి తరలిస్తున్న లారీలను, జెసిబిలను గ్రామస్తులు పార్టీ నాయకులతో కలిసి టిడిపి ఇన్‌చార్జి నాగేశ్వరరావు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కన్నా ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్‌లు పొలుబోయిన శ్రీనివాసులు, బెల్లం కృష్ణమోహన్, సీనియర్ నాయకులు బంగారురెడ్డి, రాచగర్ల శివ, బాలమురళి, కత్తి శ్రీహరి, పల్లేటి హరిబాబు, పోలిశెట్టి వెంకటరమణ, కత్తి కొడయ్య, నవీన్, కత్తి వెంకటేశ్వర్లు, గడ్డం నవీన్, కాటా బత్తిన వెకంటేశ్వర్లు ,అంచపోగు వాసు, నాయుడు అంజనేయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం




**ముత్తుకూరు, ఆగస్టు1, ప్రభాతవార్త** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం సోమిరెడ్డి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన మాట్లాడారు. క్రీడశాఖ మంత్రిగా ఉన్నప్పుడు క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగపడ్డామని ఆయన తెలిపారు. ఈ క్రీడాపోటీలకు 70టీములు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఫస్ట్, సెకండ్, థర్డ్, ఫోర్త్ టీములు సొంత నిధులతో క్రికెట్ కిట్లు ఇప్పిస్తామని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే క్రీడాకారులకు పెద్దపీఠ వేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, బొమ్మి సురేంద్ర, కొండదరామయ్య, మల్లికార్జున యాదవ్, దీనయ్య, ఆలిమత్తు, అక్కయ్య గారి ఏడుకొండలు, నేలటూరు మాజీ సర్పంచ్ జనార్ధన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయపట్నం పోర్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

**కందుకూరు, ఆగస్టు1, ప్రభాతవార్త** మంగళవారం రామాయట్నం పోర్టు నిర్వసిత నూతన నిర్మాణ గ్రామాలను పోర్టు సిఐటీయు కమిటి ఆధ్వర్యంలో కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు సభ్యులు మల్యాద్రి, నూతనపాటి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఆవులవారిపాలెం, మొండివారిపాలెం గ్రామాల్లో నిర్మిస్తున్న గృహాలను పరిశీలించారు. ఇంటి నిర్మాణం ఇచ్చిన ప్యాకేజీ డబ్బులు, పాత ఇండ్లకు ఇచ్చిన డబ్బులతో నిర్మాణం చేసుకుంటున్నారు. ఒక్కొక్క ఇంటికి 20లక్షల నిర్మాణ వ్యయం అవుతుంది. పోర్టు వాళ్లు ఇచ్చిన డబ్బులు అయిపోయాయి. ఇక మేము ఎలాబ్రతకాలని వాళ్లు ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ నిర్మాణం నత్తనడక వల్ల రేకుల షెడ్‌లో చుట్టు పట్టలు కట్టుకుని పాఠాలు చెబుతున్నారు. ఆసుపత్రి అసలు మొదలే కాలేదు. దీనివలన సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారు. నిర్వాసిత కుటుంబాలకు, ముందుగా ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ ప్రకారం అన్ని సదుపాయాలు కల్పించి ఆ తరువాతగ్రామాలు ఖాళీ చేయాలని 2013చట్టంలో ఉన్నా, ఇక్కడ అవి అమలు జరపకుండా ఖాళీ చేయించారు. ఆవులవారిపాలెం, మొండివారిపాలెంలో బడి పిల్లలు స్కూల్ నిర్మాణం వెంటనే పూర్తిచేయాలని, వారికి ఇస్తామన్న ప్యాకేజీ కనీస వేతనం నెలకు బస్తా బియ్యం, 2సంవత్సరాలపాటు ఇవ్వాలని, రోడ్లు, కాలువలు నిర్మాణం వెంటనేచేపట్టాలని, రామాయపట్నం పోర్టు కమిటీ నాయకులు జి.వెంకటేశ్వర్లు, తాళ్లూరి మాల్యాద్రి, నూతలపాటి వెంకటేశ్వర్లు ప్రభుత్వాని డిమాండ్ చేశారు.

## పోలేరమ్మగుడిలో పౌర్ణమి పూజలు



**జలదంకి, ఆగస్టు1, ప్రభాతవార్త:** జలదంకి పంచాయతీ పరిదిలోని కమ్మపాళెం గ్రామ పడమటి చివార్లలో వేంచేసివున్న గ్రామదేవత కోరినకోర్కెలుతీర్చే పోలేరమ్మతల్లి గుడిలో మంగళవారం పౌర్ణమిపూజలు నిర్వహించారు. ఈసందర్భంగ అమ్మవారికి వేశేషపూజలు చేశారు. బారీగతరలివచ్చిన భక్తజనం కాయాకర్పూరం సమర్పించి కాయా, కర్పూరం సమర్పించారు. ఆలయ పూజారి యానాదయ్య అభిషేకాలు నిర్వహించి తీర్ధప్రసాదాలు అందజేశారు. జలదంకి భజనబృందం వారు ఆలపించిన భక్తిరసగీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మద్యాహ్నంవేళ అన్నదానకార్యక్రమం చేపట్టారు. సాయంత్రం సామూహిక మహాహారతి అనందరం రాష్ట్ర సాదుపరిషత్ వారిచే బజన కార్యక్రమం వంటివాటితో ఆప్రాంతంలో భక్తిభావం ఉట్టిపడింది. గత ఏడాది గ్రామానికి చెందిన గొట్టిపాటి కొండపనాయుడు, శ్రీదేవి దంపతులు ఎంతో ప్రతిష్టాత్మకంగ ఆలయ నిర్మాణం చేపట్టారు. అప్పటినుంచి అమ్మవారికి ప్రత్యేకపూజలు ఆద్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తు కమ్మవారిపాళెం గ్రామస్తులు వేడుకలు చేపడుతున్నారు.

## నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**నెల్లూరు అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త** 10న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ హరినారాయణన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ 1నుంచి 2 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ 200 మి.గ్రాములు, 3నుండి 19సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ 400 మీ.గ్రా మాత్రలు మధ్యాహ్నం భోజనం తరువాత వేసుకోవాలని సూచించారు. జిల్లాలోని 526399 విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను స్వయంగా అందించి వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు స్వయం సహాయ బృందాలు, సచివాలయసిబ్బంది కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తగిన సూచనలు అందజేశారు.

# దారులన్నీ దర్గావైపే..

### నాలుగో రోజు సైతం... స్వర్ణాల చెరువులో రొట్టెలు మార్పిడికి ఉప్పొంగిన భక్తజనం



**నెల్లూరుటౌన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రొట్టెల పండుగ ప్రారంభమై మంగళవారం నాటికి నాలుగు రోజులు అయినప్పటికీ వివిధ ప్రాంతాల నుంచి రొట్టెలను మార్చుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. రొట్టెల పండుగ నాలుగో రోజు మధ్యాహ్న సమయం నాటికి భక్తుల రద్దీ మరింత పెరిగింది. ప్రశాంత వాతావరణంలో ఉల్లాసభరితంగా స్వర్ణాల చెరువులో రొట్టెలను భక్తులు ఒకరికొకరు మార్పిడి చేసుకుంటూ ఉత్సాహంగా తమకు కావలసిన కోరికల రొట్టెలతో తిరిగి వెళుతున్నారు.

**పరిశుభ్రతకు పెద్ద పీట వేసిన అధికార యంత్రాంగం...**

ప్రభుత్వ ఏర్పాట్ల ప్రజల సంతృప్తి భక్తి శ్రద్ధలతో దర్గాలో ప్రార్ధనలు కొనసాగుతున్నాయి. మతసామరస్యానికి నిలువెత్తు ప్రతీకగా పండుగ మంగళవారం సాయంత్రం కల్లా భక్తుల రద్దీ కొద్దిగా తగ్గినట్లు కనిపించింది. అధికార యంత్రాంగం దీక్ష దక్షిత పారిశుధ్య కార్మికుల నిరంతర శ్రమతో దర్గా మరియు స్వర్ణాల చెరువు ప్రాంతాల్లో అత్యంత పరిశుభ్రంగా ఉంచడం జరిగింది. జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ కమిషనర్ నిత్య పర్యవేక్షణలో ఈ పండుగ కొనసాగడం విశేషం.





## జగనన్న సురక్ష ద్వారా 5,77,374 ధృవీకరణ పత్రాలు అందజేత



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లాలో ఐదు వారాల పాటు నిర్వహించి 769 సచివాలయాల పరిధిలో ప్రజలకు అవసరమైన 5,77,374 సేవలను పరిష్కరించి ధృవీకరణ పత్రాలు ఉచితంగా అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అందిస్తున్న సర్వీసులను ప్రతి గడప వద్దకు తీసుకెళ్ళడం, అలాగే నవరత్నాల కార్యక్రమం కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందాలన్న ఏకైక లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 2023 జూన్ 24వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు ఐదు వారాల పాటు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాలోని 769 సచివాలయాలు, 13,744 క్లష్టర్ పరిధిలోని వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మండల అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవసరమైన 5,85,323 సర్వీసులను నమోదు చేసుకొని, 5,77,374 సర్వీసులను పరిష్కరించడం జరిగిందన్నారు. సరైన ఆధారాలు లేనందున 6,415 సర్వీసులను తిరస్కరించగా, మిగిలిన 1,534 సర్వీసెస్ ఎస్ఎల్ఏ పిరియడ్‌లో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. సర్వీసెస్ పరిష్కారంలో 98.78 శాతం మేర లక్ష్యం సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మొత్తం 8,37,465 కుటుంబాలకు గాను జగనన్న సురక్ష కార్యక్రమంలో 7,31,108 కుటుంబాలను కవర్ చేయడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్యాంపుల్లో 2,55,482 మంది ప్రజలు పాల్గొనడం జరిగిందిని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందజేసిన ఉచిత సేవల వలన సుమారు 2.97 కోట్ల రూపాయల ఆర్థిక పరమైన ప్రయోజనం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుసంధానం చేయగా ప్రజల వద్ద నుంచి ఈకేవైసీ కొరకు 4,942 అర్జీలు రాగా, అందులో 4,322 అర్జీలు పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమ అమలులో నాణ్యతతో ధృవీకరణ పత్రాల జారీలో రాష్ట్ర స్థాయిలో జిల్లా మొదటి స్థానంలోను, సేవలందించడంలోరాష్ట్ర స్థాయిలో జిల్లా రెండో స్థానంలో నిలిచిందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో జూన్ 24వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు ఐదు వారాల పాటు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో గ్రామ స్థాయిలో వాలంటీర్ నుండి జిల్లా స్థాయి వరకు సంబంధిత శాఖల అధికారులు కష్టపడి పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కోవూరు మండల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నాణ్యతతో నిర్వహించినందుకు తహశీల్దార్ పద్మజ, మండల అభివృద్ధి అధికారి శ్రీహరి, ఈవోపీఆర్డీ ఆదినారాయణ, డిప్యూటీ తహశీల్దార్ ఇలియాజ్‌లను జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అభినందించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు పరిచినందుకు కృషి చేసిన డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డిని, అలాగే జగనన్నకు చెబుదాం కారక్యక్రమం అమలుని పటిష్టంగా నిర్వహించిన జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవిని, వారి సిబ్బందిని అభినందించి ప్రశాంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగలో రెడ్‌క్రాస్ వైద్యసేవలు అభినందనీయం



**నెల్లూరుటౌన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ప్రసిద్ధిగాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారిక పండుగ నెల్లూరు నగరం దర్గామిట్టలో వెలసియున్న బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు విచ్చేసిన భక్తులకు వైద్య సేవలు అందిస్తున్న రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయమని జిల్లా ఎస్పీ డాక్టర్ పి.తిరుమలేశ్వరరెడ్డి ప్రశంసించారు. మంగళవారం నాలుగో రోజు కూడా వైద్యసేవలు అందిస్తున్నట్లు రెడ్‌క్రాస్ ఉచిత వైద్య శిబిరంను సందర్శించిన ఎస్పీ తన బీపీ పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి పగలు, రాత్రి వైద్య సేవలు అందిస్తూ ఉచితంగా మందులు ఇవ్వడం అభినందనీయమన్నారు. బారాషమీద్ దర్గా ప్రాంగణంలో వైద్య సేవలు అందిస్తున్న రెడ్‌క్రాస్ వలంటీర్లు, పీఎంపీ, ఆర్ఎంపీ నాయకులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగలో సౌకర్యాలపై కమిషనర్ వికాస్‌మర్మత్ విస్తృత తనిఖీలు



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 1, ప్రభాతవార్త** బారా షాహీద్ దర్గాలో రొట్టెల పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు నాల్గో రోజు అందుతున్న సౌకర్యాలను నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ మంగళవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. పండుగకు పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులకు దర్గా ప్రాంగణం, రొట్టెలు మార్చుకునే స్వర్ణాల చెరువు తీర ప్రాంతంలో అన్నివసతులను నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ దర్గా ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం ఉండేలా నిరంతరం కృషి చేస్తున్నామని కమీషనర్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు, స్నానాల గదులను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని వెల్లడించారు. పండుగలో ఏర్పాటు చేసిన రెడ్‌క్రాస్ మెడికల్ స్టాల్ అందిస్తున్న సేవలను, మంచినీటి కేంద్రాల్లో నీటి పీపీఎం నాణ్యతను కమీషనర్ పరిశీలించారు. భక్తులకు అందిస్తున్న మంచినీటిని పరిశుభ్రంగా ఉంచాలని, మంచినీటి శిబిరాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వాడి పడేసిన కవర్లు, పేపర్లు ప్రాంగణంలో కనిపించకుండా శుభ్రం చేయాలని, దర్గా పరిసరాలు మొత్తం ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టాలని ఆదేశించారు. దర్గా లోపల విక్రయిస్తున్న ఐస్ క్రీమ్ దుకాణాలు, పానీపూరి దుకాణాల్లో తినుబండారాలు నాణ్యతను కమీషనర్ స్వయంగా పరీక్షించారు. నాణ్యమైన ఉత్పత్తులను మాత్రమే విక్రయించాలని విక్రయదారులకు కమీషనర్ సూచించారు. అదే విధంగా నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయం జరపరాదని హెచ్చరించారు. దర్గాలో ఏర్పాటు చేసిన నగర పాలక సంస్థ రిసెప్షన్ కేంద్రం ద్వారా రొట్టెల పండుగలో జరుగుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడం, భక్తులకు సంబంధించిన వివిధ రకాల సమాచారాన్ని తెలియజేస్తున్నామని వివరించారు. బారా షాహీద్‌ల దర్శనానికి బారికేడ్ల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మంచినీటి వసతి అందించడం, క్యూలైన్లు ప్రశాంతంగా ముందుకు సాగేలా పోలీసుల పర్యవేక్షణ తదితర అంశాలను కమీషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. దర్గా లోపలి ప్రధాన ప్రాంగణాలు, దర్గాకు వచ్చే రోడ్డు వెంబడి ప్రాంతాలు, పార్కింగ్ స్థలాల వద్ద నరగ పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఉచిత మంచినీటి కేంద్రాలకు నిరంతరం నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరంతో పాటు ఇతర హాస్పిటల్స్ స్వచ్ఛందంగా ఏర్పాటు చేసి ప్రాథమిక వైద్య శిబిరాల్లో భక్తులకు అవసరమైన మందులు, ప్రథమ చికిత్స, అంబులెన్స్ సౌకర్యం, ఇతర వైద్య సదుపాయాలను అందించేలా అన్ని జాగ్రత్తలు వహించాలని కమీషనర్ సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఆధారంగా అన్ని జోన్లను క్షుణ్ణంగా పరిశీలించడం, అవసరమైన సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తున్నామని కమీషనర్ తెలిపారు. జనాల్లో తప్పిపోయిన చిన్నారులు, వృద్ధులు, కుటుంబ సభ్యుల సమాచారాన్ని నిరంతరం కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా ప్రచారం అందించి తప్పిపోయిన వారిని కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిరంతరం ఉండేలా జాగ్రత్తలు వహించాలని, ట్రాన్స్ ఫార్మర్లు, ఇతర ప్రమాదకర విద్యుత్ ఉపకరణాలు ఉన్న ప్రాంతాలకు భక్తులు రాకుండా పహారాకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని సూచించారు. రొట్టెలు మార్చుకునే స్వర్ణాల తీరం వెంబడి చిన్నారులు నీళ్లలో లోతుగా ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా పటిష్టమైన నిఘా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యంగా మహిళా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కమీషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకుని రొట్టెల పండుగ నిర్వహణను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్, కమీషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇ-క్రాప్ పంట నమోదు ప్రక్రియ



**వింజమూరు, ఆగస్ట్ 1ప్రభాతవార్త:** వింజమూరులోని రైతుభరోసా కేంద్రం -4పరిధిలోని నేరేడుపల్లి గ్రామ వ్యవసాయ పొలాల్లో మంగళవారం వేరుశనగ పంటలను ఇ-క్రాప్ పంట నమోదు ప్రక్రియను చేపట్టారు. విఎఎ మానస నేరేడుపల్లిలోని 19.4ఎకరాల్లో విత్తనాలు , 8మంది సాగుచేస్తున్న వేరుశనగపంటను పరిశీలించి పంటను నమోదు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైతుల వివరాలతో సహా పంటను పూర్తిస్థాయిలో ఇ-క్రాప్ చేశామన్నారు. సకాలంలో ఇ-క్రాప్‌ను నమోదు చేయడం వలన రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో రైతు పంటను నష్టపోతే రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పంట ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తిసు ందన్నారు.

## వైసిపి మండల కన్వీనర్ పదవి బిసి వర్గానికి ఇవ్వాలి



**వింజమూరు, ఆగస్ట్1 ప్రభాతవార్త:** వింజమూరు వైసిపి మండల కన్వీనర్ పదవిని బిసి సామాజికవర్గానికి ఇవ్వాలని బిసి నాయకులు మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య కోరారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో 2024ఎన్నికల్లో తిరిగి వైసిపిని గెలిపించుకునేందుకు మండలంలో బలమైన సామాజికవర్గమైన బిసి వర్గంలో ని వారికి కన్వీనర్ పదవి ఇవ్వాలన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి కాలం నుడి నేటి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి వరకు వారి వెంటనే బిసి వర్గాలు ఉంటూ బలాన్ని చేకూరుస్తున్నారన్నారు. ఉదయగిరి నియోజకవర్గ మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలు బిసి సామాజికివర్గానికి న్యాయం చేయాలని ఆయన కోరారు. వార్డు సభ్యులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆనంగి రమణయ్య ఎన్నో ఏళ్ళుగా మండలంలో పార్టీకి సేవలందిస్తున్నాడని ఈదపా తనకు మండల కన్వీనర్ పదవిని ఇస్తే తన శాయశక్తులా పార్టీ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తా దని, కార్యకర్తల వెంట క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా నడుస్తూ మండలంలోని నాయకులందరినీ కలుపుకుంటూ పోతాడని తెలిపారు. కావున పార్టీ నాయకులు ఆనంగికి మండల కన్వీనర్ పదవిని ఇవ్వాలని కోరారు.

## మున్సిపల్ కార్మికుల పట్ల సియం చిన్నచూపు తగదు



**కావలి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికుల పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారని మున్సిపల్ కార్మిక నేతలు, సిఐటియు నేతలు దుయ్యబట్టారు. సియం ఇచ్చిన హామీని నెరవేర్చి మున్సిపల్ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అనుబంధ పారిశుధ్య కార్మికులు మంగళవారం కావలిలో విధుల్ని బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. జాతీయ రహదారిపై ప్రభుత్వ పాలన పోకడలను విమర్శిస్తూ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య, సిఐటియు నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్.కె.రెహనాబేగం, సిఐటియు నేత పసుపులేటి పెంచలయ్యలు పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు కాలేదన్నారు. సియం నాలుగేళ్ల పాలనలో కార్మికులు ఆందోళనలు చేపడుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కార్మికులు పారిశుధ్య పనులు చేసి ప్రజారోగ్యాన్ని కాపాడారన్నారు. ఇలాంటి కార్మికుల పట్ల సియం చిన్నచూపు తగదన్నారు. డైలీ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు నెలకు 8 వేల రూపాయలు, క్లాప్ డ్రైవర్లకు నెలకు పది వేల రూపాయలు ఇస్తూ పనులు చేయించడం దుర్మార్గమన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన పనిముట్లు ఇవ్వలేదన్నారు. పట్టణ విస్తరణ మేరకు తగినంత మంది కార్మికులను నియమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 7వ తేది రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్ని ముట్టడిస్తామని హెచ్చరికలు చేశారు.ఈ కార్యక్రమాలలో జి.మధుసూదన్‌రావు, కార్మిక యునియన్ నాయకులు తురక శీనయ్య, బిరదల మహేష్, ఒంగోలు రమేష్, మహిళా కార్మికులు పి.చిన్నమ్మ, అనిత, జ్యోతి, రాజేశ్వరి, రాగమ్మ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## 2న వెంకనపాలెంలో మాజీ మంత్రి సోమిరెడ్డిచే రచ్చబండ ప్రారంభ కార్యక్రమం

**తోటపల్లిగూడూరు, ఆగష్టు 1,ప్రభాతవార్త** : రాష్ట్ర మాజీ మంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బుధవారం తోటపల్లి గూడూరు మండలంలోని వెంకనపాలెం గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీడీపీ కార్యాలయం నిర్వాహకులు వెల్లడించారు. ఈ గ్రామం నుంచి ప్రారంభం కానున్న రచ్చబండ సర్వేపల్లి నియోజకవర్గం అన్ని మండలాల్లో నిర్వహించే విధంగా ప్రణాళిక సిద్దం చేసుకున్నట్లు తెలుస్తుంది. గతంలో కూడా మాజీ మంత్రి ఈశన్య దిక్కున ఉండే వెంకనపాలెం నుంచి తన ప్రచార కార్యక్రమాలు ఆనవాయితీగా నిర్వహించే సంప్రదాయం కొనసాగిస్తున్నారు.

## గ్రంధిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విష్ణు సతీమణి శివప్రియ రెడ్డి



**కావలి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** కావలి మాజీ మున్సిపల్, మాజీ ఎయంసి చైర్మన్ గ్రంధి యానాదిశెట్టిని, కుటుంబ సభ్యుల్ని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి సతీమణి శివప్రియ రెడ్డి పరామర్శించారు. గ్రంధి సతీమణి ఇటీవల కాలం చెందడం తెలిసిందే. దీంతో విష్ణు సతీమణి శివప్రియరెడ్డి మంగళవారం కావలిలోని గ్రంధి నివాసానికి వెళ్లారు. పరామర్శించారు. గ్రంధి, ఆయన కుమార్తె మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్యలతో ఆమె మాట్లాడారు. విష్ణువర్ధన్‌రెడ్డి ఆరోగ్య కారణాల దృష్ట్యా రాలేకపోయారని ఆమె తెలిపారు. గ్రంధి సతీమణి లక్ష్మికుమారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

## పల్లిపాలెం గిరిజన కాలనీలో అన్నదానం



ఇందుకూరుపేట, ఆగష్టు 1, ప్రభాతవార్త మండలంలోని గంగపట్నం పంచాయతీ పల్లిపాలెం గిరిజన కాలనీలో మంగళవారం గ్రామంలో నివసిస్తున్న చల్లా యానాదులకు నెల్లూరు జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పీవీ రమణ తేజ కుమారుల పట్టిన రోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కుటుంబాల్లో ఏ కార్యక్రమం జరిగినా గిరిజనులకు అన్నదానం, వస్త్రదానం చేసే సాంప్రదాయం ఉన్నట్లు వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఇదే విధంగా సేవాభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, ఏందొటి సురేంద్ర, ఏలూరు బుజ్జయ్య, పత్రా సుబ్రహ్మణ్యం, పొట్లూరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారిత మహాశక్తితో చెంచలబాబుయాదవ్



**ఉదయగిరి ఆగష్టు 1 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో మహాశక్తి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చెంచలబాబుయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళాసాదికారతకు కృషి చేశారని ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డ్వాక్రా సంఘాలను ప్రారంభించి మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో కృషి చేశారని మహిళలు పొదుపు ఉద్యమానికి చంద్రబాబునాయుడు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ మ్యానిపెస్టోలో మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని జిల్లాలో ఉచిత బస్సు ప్రయాణసౌకర్య కల్పించి తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి 15 వేల రూపాయాలు భరోసాను ప్రకటించారు. ఆడబిడ్డ నిధి నుండి 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి 15 వందలు ఇస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న, రియాజ్, బాగ్యమ్మ, మాజీ జడ్‌పిటిసి జ్యోతి, మండల మహిళా అద్యక్షురాలు అక్కమ్మ, అరుణమ్మ తదితరులు పాల్గోన్నారు.

# ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి



**సీతారామపురం ఆగష్టు 1 ప్రభాతవార్త:** సీతారామ పురం మండలంలోని బాలాయపల్లి పంచాయితీలో ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గడపగడప కార్యక్రమంలో ముమ్మరంగా పర్యటించారు. రంగనాయుడు పల్లి, బాలయపల్లి, పోకలవారిపల్లి, అంకిరెడ్డిపల్లి గ్రామాలలో పర్యటించి ప్రజల వద్దకు వైసిపి పాలనలో సంక్షేమపథకాలు వారికి వివరించారు. అదే విధంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏ కార్యక్రమం చేసిన అద్భుతమని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడిందని ఆయన తెలిపారు.

భారతదేశంలో ఎక్కడ లేని విధంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టి ఎమ్మెల్యేలను ప్రజల వద్ద పంపించి చరిత్ర సృష్టించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, బాలాయపల్లి సర్పంచ్ కల్లూరు వెంకటరెడ్డి, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గాప్రసాద్, వైస్ ఎంపిపి బసిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపిడిఒ రంగా రావు, బాలినేని మాబయ్య, గుండ్లపల్లి తిరిపాలు, సచివాలయ సిబ్బంది ,నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# బాధిత కుటుంబానికి పది వేలు అందజేసిన కాకర్ల సురేష్

**కొండాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** కొండాపురం మండలంలోని ఇసుకదామెర్ల పంచాయతీ పొట్టిపల్లి గ్రామానికి చెందిన చౌటూరి మాలకొండయ్య ఇటీవల కిడ్ని వ్యాధితో మరణించారు. ఈ విషయాన్ని స్థానిక టిడిపి నాయకులు గద్దె మాధవరావు కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి కాకర్ల సురేష్ ట్రస్టు సభ్యుల ద్వారా మంగళవారం బాధిత కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పేద వారి కోసం భగవంతుడే కాకర్ల రూపంలో మన నియోజకవర్గానికి వచ్చి ప్రతి పేదవారి కుటుంబానికి తనవంతు సహాయం చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోగుంటుపల్లి రమణయ్య, కోట మాల్యాద్రి, కాకర్ల ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.













# రొట్టెలపండగ దృశ్యమాలిక

ఫోటోలు: నందా మాల్యాద్రి











## తల్లిపాలు అమృతంతో సమానం





**బుచ్చి ఆగష్టు1 ప్రభాతవార్త** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం అని సూపర్‌వైజర్ శంకుతల తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీపరిధిలోనిఇస్కపాళెం,పల్లిపాళెం,మిక్సిడ్ అంగన్‌వాడీ సెంటర్‌లో జరిగిన తల్లిపాల వారోత్సవాలలో సూపర్‌వైజర్ తల్లులకు తల్లిపాల విశిష్టత గురించి తెలియజేశారు. ప్రతి తల్లిబిడ్డకు ముర్రుపాలు ఇవ్వాలని తద్వారా వారు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.కొందరు తల్లులు బిడ్డలకు పాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తారని దాని వల్ల రొమ్ముక్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు.ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని తద్వారా తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఆమె చెప్పారు .ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కె.రాజకుమారి, జె.జ్యోతి,ఆయాలు,తల్లిలు పాల్గొన్నారు.

## విశ్వనాధరావుపేట జెడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంపిడివో



**బిట్రగుంట, ఆగస్టు 1 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యాశాఖాధికారులతో కలిసి బోగోలు ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పిల్లలు మధ్యాహ్న భోజనాన్ని 75 శాతం మాత్రమే తినడం గమనించారు. వంద శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఠాగూర్‌ని కోరారు. భోజనం ఎలా వుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని తిని రుచి చూసి నాణ్యతా ప్రమాణాలు పెంచాలని మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీని అదేశించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను కూడా తనిఖీ చేసి ఇంజనీరింగ్ అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండల విద్యాశాధికారులు జయలక్ష్మి, నరసింహరావు, ప్రధానోపాధ్యాయులు ఠాగూర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతల ఆరోపణలు ఖండించిన వైకాపా నేతలు



**తోటపల్లిగూడూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త** మండలంలోని నరుకూరు రిషి కళ్యాణ మండపంలో మంగళవారం వైకాపా నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బుధవారం 10గంటలకు నరుకూరు రిషి కళ్యాణ మండపంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండలంలో రెవెన్యూ సమస్యలపై అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. సౌత్ ఆములూరు గ్రామంలో టీడీపీ వారు కక్షపూరితంగా ఫ్లెక్సీ తొలగింపుపై మంగళవారం నరుకూరు రిషి కళ్యాణ మండపంలో మండల వైకాపా నేతలు పత్రికా విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో టీడీపీకి చెందిన మల్లిఖార్జుననాయుడు ఉద్దేశపూర్వకంగా తమ పార్టీ ఫ్లెక్సీ చించివేసి తొలగించారని వాస్తవాలు సీసీ కెమెరాలో రికార్డు అయినట్లు తెలిపారు. సమావేశంలో ప్రత్యక్ష సాక్షి అభిలాష్ మాట్లాడుతూ చుక్కల మల్లిఖార్జున్ తనకు ఆరు సార్లు ఫోన్ చేసి ఫ్లెక్సీ తొలగించమని చెప్పడంతో తాను తొలగించానని చెప్పారు. వాస్తవాలు ఇలా ఉండగా తెలుగుదేశం నేతలు పోలీసు స్టేషన్‌కు వచ్చి మీడియా సమావేశంలో ఎలాంటి సంబంధం లేని మంత్రి వివాదంలోకి లాగడం పట్ల వైకాపా నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బాధ్యతగల నేతలు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎప్పుడూ కూడా తగవులు ప్రోత్సహించదని, నియోజకవర్గ అభివృద్ధి ఆయన లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో మండల వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, సచివాలయ కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాసులునాయుడు, ఆకుల మధుసూదన్‌గౌడ్, రంగినేని కిరణ్, వేముల శ్రీనివాసులు, కిషోర్, నరసింహ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల్లో మరింత అవగాహన పెంచేలా దృష్టి పెట్టాలి



**కోవూరు, ఆగష్టు 1 ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారుల్లో మరింత అవగాహన పెంచి సకాలంలో నిర్మాణాలు పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం కోవూరు మండలంలోని అన్ని సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఇటువంటి మంచి అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. చేపట్టే నిర్మాణాల్లో ప్రభుత్వం నిర్దేశించిన నిమబ నిబంధనలతో పాటు నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అనంతరం ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వారీగా ప్రగతిపై సమీక్షించారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, ఆగష్టు 1 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో శ్రావణ మంగళవారం సందర్భంగా ఆలయంలో స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మునగపాటి వెంకటేశ్వర్లు-రమణమ్మ, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఋత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




**నెల్లూరు అర్బన్, ఆగష్టు 1, ప్రభాతవార్త** మానవ శరీరంలోనే అత్యంత పటిష్టమైన ముఖ్యమైన దంతాలను సంరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ తరచూ దంత పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ జి.సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం స్మైల్ సూపర్‌స్పె షాలిటీ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టరేట్ ప్రాంగణంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచ్ కార్యాలయంలో జరిగిన ఉచిత దంత వైద్యశిబిరంలో ముఖ్య అతిధిగా మేనేజర్ సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ దంతాల గురించి తీసుకొన్నంత శ్రద్ధ దంతాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పంటి సమస్య ఉన్నట్లు తెలిసిన వెంటనే డెంటల్ హాస్పిటల్‌కు దంత వైద్యుని సంప్రదించి సమస్యను చెప్పినట్లయితే చిన్నపాటి చికిత్సలతో వైద్యుని సలహాతో సరిచేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. మన దేశ ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించని కారణంగా దంత సమస్యలు తీవ్రం అవుతున్నాయని అన్నారు. స్మైల్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరాలు నిర్వహించి ప్రజలను జాగృతి చేయడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని దంత వైద్యశిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని దంత వైద్యులు ఇచ్చే సలహాలను పాటించినట్లయితే ఎక్కువ కాలం దంతాలు మన్నికగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్మైల్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ కాస్మోటిక్ డెంటల్ సర్జన్ జి.భవాని మాట్లాడుతూ మానవని దంతాలకు 200 సంవత్సరాలు ఆయువు ఉంటుందని అయితే మనిషి ఆయుష్ గరిష్టంగా 100 సంవత్సరాలు అయినప్పటికి దంతాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల 50 సంవత్సరాల లోపే కొందరికి దంతాలు దెబ్బతినడం, ఊడిపోవడం, పుచ్చిపోవడం తదితం సమస్యలను ఎదుర్కోవడం జరుగుతుందని ఆమె అన్నారు. ప్రస్తుత అత్యధిక దంత వైద్యం అందుబాటులో ఉందని ప్రమాదవశాత్తు దంతాలు విరిగిపోతే రూట్ కెనాల్ ద్వారా దంతాలను సరిచేసుకునే అవకాశం ఉందని అలాగే పూర్తిస్థాయిలో పళ్లు ఊడిపోయిన సహజ పళ్లఉ దీటుగా కొత్త పళ్ల సెట్లు అమర్చుకోవచ్చని ఆమె వివరించారు. చిన్నప్పటి నుండే దంతాల పట్ల అవగాహన కలిగి ఉండాలని బ్రష్‌తో పళ్ళు అడ్డదిడ్డముగారుద్దడం వల్ల తక్కువ కాలంలో పళ్ళు దెబ్బతింటాయనిఅందువల్ల బ్రష్ చేసుకునే విధానాన్ని తెలుసుకున్నప్పుడు పళ్లు ఎక్కువ కాలం దెబ్బతినకుండా ఉంటాయని అన్నారు. ఈ ఉచిత దంత వైద్య శిబిరంలో దంతాల పట్ల ఆమె అవగాహన కల్పించారు. ఉదయం, నిద్రపోయే ముందు బ్రష్ చేసుకోవడం మంచి అలవాటు అని ఇలా చేసినప్పుడు పళ్ళ మధ్యలో మిగులు ఆహార పదార్థాలు పళ్ళ మధ్యలో నుంచి తొలగిపోతాయని చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న సుమారు 60మందికి ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించివారి దంత సందేహాలను తొలగించడంతో పాటు దంతాల పట్ల అవగాహన కల్పించారు. ఉచిత వైద్య శిబిరం ముగింపులో ఎస్‌బీఐ మేనేజర్ సత్యనారాయణకు దంత వైద్యులు భవాని పుష్పగుచ్ఛాలు అందించి అభినందన తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉచిత దంత వైద్య శిబిరంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బందితో పాటు కలెక్టర్ ప్రాంగణంలోని వివిధ కార్యాలయాల సిబ్బంది స్మైల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పీఆర్వో షేక్ హుమాయున్, దంత వైద్య సహాయకురాలు భాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమపథకాలు



సీతారామపురం **ఆగష్టు 1, ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని బిట్-2 సచివాలయం పరిధిలో తంగసానిపల్లి,నారాయణంపేట, పండ్రంగి గ్రామాలలో ఉదయగిరి వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసిగడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు సంక్షేమపథకాలు అందిన తీరునుఅడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పెన్షన్లు హౌసింగ్ ,నీటి సమస్యల గురించి ప్రజలు ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు.ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతు ప్రతి ఇంట్లో సంక్షేమపథకాలు అందాయని ప్రజలురాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎంపిపి చింతంరెడ్డి పద్మావ తి,మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రామిశెట్టి తిరపతయ్య,గుండ్లపల్లి తిరిపా ల్,బక్కా కొండయ్య, వెంకటరెడ్డి,ఎంపిటిసి తిరపతయ్య,సుబ్బారెడ్డి, తదితరనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడి రైతుల్లో అవగాహన పెంచేలా చూడాలి



**కోవూరు, ఆగష్టు 1 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న పశు సహాయకులు వారి వారి పరిధిలో ఉన్న పాడి రైతుల్లో పాల ఉత్పత్తిని పెంచేలా దృష్టి పెట్టాలని పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో కోవూరు మండలంలోని సచివాలయాల్లో పనిచేస్తున్న పశు సంవర్థక శాఖ సహాయకులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన పశువులకు సంబంధించిన మందులను మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై పాడి రైతుల్లో అవగాహన కల్పించి సకాలంలో వైద్యసేవలు పొందేలా చూడాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంబులెన్స్ సేవలపై కూడా పాడి రైతులకు తగు సూచనలు, సలహాలు అందించి వాటిని వారు ఉపయోగించుకునేలా దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి వచ్చిన ఈ మందులను ఒక ప్రత్యేక రిజిష్టర్‌లో నమోదు చేసుకుని ఏయే రైతులకు ఏ రోజు ఏయే మందులు ఇచ్చారో రిజిష్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఏవో సజ్జాద్, పశు సహాయకులు ఉన్నారు.

## సైబర్ సెక్యూరిటీపై మరింత అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, ఆగష్టు 1 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులకు మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ సెక్యూరిటీపై మరింత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని టీసీఎస్ సీనియర్ ఆర్కెటిక్ డాక్టర్ శోభాబిందు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకుల నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకునేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఈసీఈ, సీఎస్ఈ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన ఈ అవగాహన సదస్సు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ బోధనా రంగంలో అధ్యాపకులకు నూతన విధానాల మీద అవగాహన పెంపొందించుకునేందకే ఇటువంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా తమ కళాశాలలో నిర్వహిస్తున్నామన్నారు. ఇటువంటి సదస్సులను అధ్యాపకులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని తరగతి గదుల్లో వాటిని అమలు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సమన్వయకర్తగా డాక్టర్ కె. రాధిక, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్ డాక్టర్ రజని, గాయత్రి, రాజలింగం, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ పెంచలయ్య, తదితరులు ఉన్నారు.

## ముర్రు పాలల్లో బలవర్ధకమైన పౌష్టికాహారం




**కోవూరు, ఆగష్టు 1 ప్రభాతవార్త :** బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించ్ డం వలన అందులో ఉన్న బలవర్ధ్కమైన పోషకాహారాల వలన బిడ్డల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సీడీ పీవో జ్యోతి అన్నారు. కోవూరులోని జంగంవీధిలో ఉన్న అంగన్‌వాడీ కేం ద్రంలో మంగళవారం తల్లిపాల వారో త్సవాల సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు తల్లిపాలపై వారిలో అవ గాహన పెంచేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంతమంది తల్లుల్లో బిడ్డకు పాలివ్వడం వలన తమ అందం తగ్గిపోతుందనే అపోహ ఉందని, అది సరికాదన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేసే పలు పౌష్టికాహారాలు , తక్కువ ఖర్చుతో లభించే పౌష్టికాహారాలపై వారిలో అవగాహన పెంచేలా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అంగన్‌వాడీ కార్యకర్తలు అమ్మణ్ణమ్మ, చెంచమ్మ, రజిత, నవీన, తదితరులు ఉన్నారు.

## జగనన్న సురక్ష అమలులో కోవూరుకు జిల్లా స్థాయి అవార్డు




**కోవూరు, ఆగష్టు 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేయడంలో కోవూరు మండలానికి చెందిన రెండు బృందాలు ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలోనే సక్రమంగా అమలు చేసి లబ్ధిదారులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో చొరవ తీసుకోవడం పట్ల జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మంగళవారం జరిగిన ఓ ప్రత్యేక కార్యమ్రంలో ఈ రెండు బృందాలకు ప్రశంసా పత్రాల అవార్డులను పంపిణీ చేశారు. కోవూరు ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ పద్మజ, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, ఈవోపీఆర్డీ ఆదినారాయ ణలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశం సా పత్రాలను పంపిణీ చేశారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో కోవూరు మండలానినికి జగనన్న సురక్ష కార్యక్రమంలో అమలులో అవార్డురావడం పట్ల మండల పరిషత్‌కా ర్యా లయం, తహసీల్దార్ కార్యాలయం , కోవూరు మండ లంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ప్రత్యేకంగా అధికారులను అభినందించారు.

## వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ నేడు



**కోవూరు, ఆగష్టు 1 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో గర్భవతులకు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద మధ్యాహ్న భోజన పథకాన్ని కేంద్రాల్లో అందించేవారు. దీనిపై గర్భవతులు, బాలింతలు ఆశించిన మేర దృష్టిసారించక పోవడంతో బుధవారం నుంచి వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లును గర్భవతులకు, బాలింతలకు నెలకొకసారి ఇంటి వద్దనే పంపిణీ చేసేలా ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో బుధవారం ఈ కార్యక్రమాన్ని స్థానిక పెళ్లకూరు కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల చేతులమీదుగా ప్రారంభించేలా ఐసీడీఎస్ అధికారులు చర్యలు చేపట్టారు. కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టుకు సంబంధించి నాలుగు మండలాలకు గానూ 323 అంగన్‌వాఈడ కేంద్రాల పరిధిలో 1251 మంది బాలింతలు, 1558 మంది గర్భవతులకు ఈ వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లును బుధవారం నుంచి అందజేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతి తెలిపారు.

## ముర్రుపాలు చిన్నారులకు శ్రేష్టం



**జమ్మిపాలెం(కోవూరు,) ఆగష్టు 1 ప్రభాతవార్త :** తల్లిపాలు చిన్నారులకు ఎంతో శ్రేష్ఠమని , ఈ ముర్రుపాలల్లో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల తెలిపారు. కోవూరు మండలం జమ్మిపాలెం గ్రామంలో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను ఉదాహరణపూర్వకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అమ్మణ్ణమ్మ, చెంచమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## సహారా సేవలు అభినందనీయం




**బుచ్చి ఆగష్టు 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని శాంతినగర్ ఎంపిపి గిరిజన పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు వందమందికి సహారా ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ వారిఆధ్వర్యంలో మధ్యాహ్న బోజన పథకానికి ప్లేట్లు,నోట్‌బుక్స్ ,పెన్నులు,పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఇఒ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఉన్నాయని అన్నారు.పిల్లలకు ప్రభుత్వం అన్నిసౌకర్యాలు కల్పిస్తుందని,పాఠశాలలు ఎంతో సుందరంగా తీర్చిదిద్దబడ్డాయని చెప్పారు. అనంతరం సొసైటీ అద్యక్షులు యజ్దాని బాషా మాట్లాడుతు మా సంస్థ పేద పిల్లలకోసం ఎంతో కృషి చేస్తుందని అన్నారు.దాతల సహకారం అబినందనీయమని అన్నారు.శీనయ్య,నరసయ్యకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సొసైటీ అద్యక్షులు పఠాన్ రహమతుల్లాఖాన్,దాత నరసయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివి ప్రసాద్‌రావు,ఉపాధ్యాయులు ఇంతియాజ్ అహ్మద్, ఎన్ పద్మావతి,సిహెచ్ రాజ్యలక్ష్మి, పాల్గొన్నారు.

## 80 శాతం మందికి సంక్షేమ పథకాలు



**నెల్లూరు సిటీ, ఆగష్టు 1, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు 80శాతం మందికి అందుతున్నాయని నెల్లూరు ఎంపీ, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. 19వ డివిజన్‌లో మంగళవారం మూడు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 19వ డివిజన్‌లో రూ.31లక్షలతో మూడు సిమెంటు రోడ్లు నిర్మించనున్నామని తెలిపారు. రూ.1.50కోట్లతో పనులు మంజూరు చేయనున్నామని తెలిపారు. అవసరమైతే మరిన్ని నిధులు కేటాయించి పనులు చేపడతామన్నారు. రానున్న ఎన్నికల్లోపు పనులన్నింటిని పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతి సచివాలయానికి రూ.40లక్షలు మంజూరు చేశారని, అవసరమైతే ఇంకో రూ.20లక్షలు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. 30 ఏళ్ల రాజకీయ అనుభవంలో అభివృద్ధి కోసం పాటుపడ్డామని గుర్తు చేశారు. 80శాతం మందికి పథకాలు అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో విజయ డెయిరి చైర్మన్ రంగారెడ్డి, కార్పొరేటర్లు అవినాష్, నూనె మల్లిఖార్జున యాదవ్, వైసీపీ నేతలు లక్ష్మీనారాయణ, పచ్చ రవి, శ్రీధర్‌రెడ్డి, బుల్లయ్య(కుమార్), కొండేటి శివప్రసాద్ రెడ్డి, స్వర్ణ వెంకయ్య, నవీన్‌కుమార్‌రెడ్డి, మేఘనాథ్ సింగ్, శ్రీకాంత్‌రెడ్డి, శివ సునీల్‌రెడ్డి, సురేష్‌బాబు, దేవిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, యేసు నాయుడు, జడ్పీటీసీ మల్లు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న



**కోవూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త** : కోవూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన చింతగుంట గాయత్రి పుట్టుకతో బ్రెయిన్ ఎదుగు లేక, కాళ్లు, చేతులు పని చేయక మంచానికే పరిమితమైంది. పింఛన్ మంజూ రుకు వేలిముద్రలు పడకపోవడంతో విషయం తెలు సుకున్న కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తన సొంత నిధుల నుంచి రూ. 5 వేల రూపాయలను గాయత్రి మందుల ఖర్చుకు వలంటీర్ అనిల్ ద్వారా అందజేశారు. అదేవిధంగా పెళ్లకూరు కాలనీకి చెందిన పూసల చెంచమ్మ అనే మహిళ దీర్ఘకాలిక వ్యాధి సమ స్యతో మంచానికే పరిమితమైనందున ఆమె మందుల కోసం 2750 రూపాయలను మండల సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్, వైసీపీ నాయకుడు రమేష్ ద్వారా ఆ మహిళకు అందజేశారు. ఈ సందర్భంగా వ్యాధి బారిన పడిన కుటుంబ సభ్యులు ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతు భరోసా కేంద్రాలను పరిశీలించిన ఏడీఏ రాజకుమార్



**ఇందుకూరుపేట, ఆగష్టు 1, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోరైతు భరోసా కేంద్రాలను ఏడీఏ రాజ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. వీఏఏలతో కలిసి ఈ క్రాపింగ్ కార్యక్రమాన్ని ఆన్‌లైన్‌లో పరిశీలించారు. మండల వారీగా, ఆర్‌బీకేల వారీగా, పంటల వారీగా, పంటల విస్తీర్ణం తదితర విషయాలను పరిశీలించారు. ఎంఏఓలకు, వీఏఏలకు పలు సూచనలు అందజేశారు. డీఏఏ ఆదేశాలు మేరకు ఇలా చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఇందుకూరుపేట సబ్ డివిజన్‌లో ఈ క్రాప్ 50శాతం పైన అయిందని ఏడీఏ తెలిపారు.

## బదిలీ అయిన మున్సిపల్ కమీషనర్‌కు సన్మానం



**ఆత్మకూరు, ఆగస్ట్ 1 ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్‌గా రెండేళ్ళు బాధ్యతలు నిర్వహించిన రమేష్‌బాబును మంగళవారం కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఇటీవల సెలవుపై వెళ్ళి ప్రస్తుతం శ్రీకాళహస్తి మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రమేష్‌బాబును మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరం రమణమ్మ, మున్సిపల్ కమీషనర్ నాగేశ్వరరావ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్ , కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మా నించారు. ఈకార్యక్రమంలో నాయకులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మణిపూర్‌లో శాంతికి అల్లూరులో క్రైస్తవుల ర్యాలీ




**అల్లూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లూరులో మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండను అరికట్టి శాంతి నెలకోల్పాలని అల్లూరు మండలంలోని క్రైస్తవులు 500 మంది మంగళవారం అల్లూరులోని గోడౌన్ల వద్ద నుండి పేటసత్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలు, క్రైస్తవులపై దాడులు జరుగుతుంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు. మహిళలను చిత్రహింసలు పెడుతుంటే పట్టించుకునే వారే కరయ్యారని తెలిపారు. మణిపూర్‌లో అల్లర్లకు నిరసనగా శాంతి నెలకోల్పాలని మండలంలోని క్రైస్తవులు ప్రార్దిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండలంలోని పాస్టర్లు, క్రైస్తవ సోదర, సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాతావరణ మార్పులకు తగిన ఏర్పాట్లను సిద్ధం చేసుకోండి



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 1, ప్రభాతవార్త** బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు వాతావరణ మార్పులకు తగిన రీతిలో అన్ని సౌకర్యాలను పటిష్టంగా ఏర్పాట్లు చేశామని కార్పొరేషన్ కమీషనర్ వికాస్ మర్మత్ మంగళవారం తెలియజేశారు. పండుగ నిర్వహిస్తున్న ప్రాంతంలో అకస్మాత్తుగా వర్షం కురిసినా ఆశ్రయం కల్పించేలా షామియానాలు ఏర్పాటు చేసి ఉన్నా మని, భక్తుల షెల్టర్ కేంద్రాల్లో అన్ని వసతులను యధావిధిగా కొనసాగిస్తామని తెలిపారు. పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులకు దర్గా ప్రాంగణం, రొట్టెలు మార్చుకునే స్వర్ణాల చెరువు తీర ప్రాంతంలో అన్ని వసతులను నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని కమీషనర్ స్పష్టం చేశారు. పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ దర్గా ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం ఉండేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. భక్తుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు, స్నానాల గదులను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని వెల్లడించారు. వాడి పడేసిన కవర్లు, పేపర్లు ప్రాంగణంలో కనిపించకుండా నిరంతరం శుభ్రం చేయాలని, దర్గా పరిసరాలు మొత్తం ఎప్పటిప్పుడు పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాల్గో రోజు పండుగ ప్రాంతంలో విక్రయిస్తున్న హోటళ్లు, మిఠాయిలు, ఐస్‌క్రీమ్ దుకాణాలు, పానీ పూరీ దుకాణాల్లోని తినుబండారాల నాణ్యతను కమీషనర్ స్వయంగా పరీక్షించారు. నాణ్యమైన ఉత్పత్తులను మాత్రమే విక్రయించాలని విక్రయదారులకు కమీషనర్ సూచించారు. అదే విధంగా నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయం జరపరాదని హెచ్చరించారు. బారాషాహీద్‌ల దర్శనానికి బారికేడ్ల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మంచినీటి వసతి అందించడం, క్యూ లైన్లు ప్రశాం తంగా ముందుకు సాగేలా పోలీసుల పర్యవేక్షణ తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అన్ని విభా గాల అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకుని రొట్టెల పండుగ నిర్వహణను విజయవంతం చేయాలని కమీషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిఎల్‌ఒలు ఎలక్షన్ కమీషన్ ఆదేశాలు పాటించాలి

**సంగం ఆగష్టు 1 ప్రభాతవార్త** సంగం తహసిల్దారు కార్యాలయంలో తహసిల్దారు వై నాగరాజు బిఎల్‌ఒలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి పలుసూచనలు చేశారు. ప్రతి ఒక్క బిఎల్‌ఒ జీరోడోర్ నెంబర్ గుర్తించి అప్‌లోడ్ చేయాలని సూచించారు.అలాగే గ్రామంలో మరణాలు గుర్తించాలని చెప్పారు. ఒక్క కుటుంబంలో పది మందికన్నా పైన ఉంటే ఆ కుటుంబంలో ఓటర్ల గురించి విచారణ చేయాలని అన్నారు. మండలం మొత్తం 47మంది బిఎల్‌ఒలు ఉన్నారని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో బిఎల్‌ఒలు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**కందుకూరు, ఆగష్టు1, ప్రభాతవార్త** కందుకూరు మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ముట్టడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ కార్మదర్శి శేషమ్మ అధ్యక్షత వహించారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ఏ గౌస్‌భాషా మాట్లాడుతూ కార్మికులను అప్కాస్ నుండి తొలగించి పర్మినెంట్ చేయాలని మున్సిపాలిటీలో పనిచేస్తున్న సానిటరీ ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు అందరికీ ఒకే రకమైన వేతనాలు అమలు చేయాలని చనిపోయిన అనారోగ్యానికి గురైన కార్మికుల బదులు వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని సంక్షేమ పథకాలు కార్మికులకు అమలు చేయాలని, కార్మికుల జీతాల పట్టిక వివరాలు బహిరంగంగా ప్రకటించాలని కరోనా సందర్భంలో పనిచేసిన కార్మకులందరినీ పనిలోకి తీసుకుని పెరిగిన పట్టణ జనాభాకు అనుగుణంగా కార్మికుల వర్తించేఅన్ని సేవలను అమలు చేయాలని, కమిషనర్ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వడ్డెముక్కల రమణమ్మ, ఎద్దు కొండమ్మ, ఎలమందమ్మ, చెన్నమ్మ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.




# దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరుటౌన్, ఆగష్టు 1, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగ సందర్భంగా గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మంగళవారం తన కుటుంబసమేతంగా బారాషహీదులను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్వర్ణాల చెరువులో కోరికల రొట్టెలు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 15 సంవత్సరాల నుండి పవిత్ర బారాషహీద్ దర్గాతో తనకు అనుబంధం ఉందన్నారు. గత నాలుగేళ్లుగా అధికార పార్టీ శాసనసభ్యుడిగా బారాషహీద్ దర్గా అభివృద్ధికి, మరియు ఈద్గా అభివృద్ధికి తన శక్తికి మించి కృషి చేశానన్నారు. బారాషహీద్ దర్గా అభివృద్ధికి తొలి పునాది రాయి వేసింది దివంగత నేత ఆనం వివేకానందరెడ్డి అని గుర్తు చేశారు. దర్గా అభివృద్ధికి ఈ జిల్లా వాసిగా, కేంద్రమంత్రిగా వెంకయ్యనాయుడు, టీడీపీ హయాంలో మంత్రిగా పని చేసిన నారాయణ, మేయర్ అబ్దుల్ అజీజ్, ప్రస్తుత నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తదితరులు వారి వంతు కృషి చేశారన్నారు. ఇప్పటివరకు బారాషహీద్ దర్గాలో 15 కోట్ల రూపాయల పనులకు గాను 3 కోట్ల రూపాయల పనులు చేసి, బిల్లులు రాక పనులు ఆపివేశారని, వాటిపై నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి బాధ్యత వహించి మిగతా పనులు పూర్తయ్యేలా చూడాలని శ్రీధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దర్గాలో మసీదు నిర్మాణానికి రూ.7.5 కోట్లతో టెండర్లు పిలిచి 3 నెలలు పూర్తవుతున్నా ఇంకా పనులు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కోటి రూపాయలతో ముఖ ద్వారాల కోసం 70 శాతం పనులు పూర్తయ్యాయని మిగిలిన పనులు కూడా పూర్తయ్యేలా చూడాలని ఎవరితోనైనా కలిసి పని చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.

# టిడిపి జిల్లా నేత మన్నవను పరామర్శించిన చేజర్ల

కావలి, ఆగస్టు 1 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర సతీమణి విజయకుమారి ఇటీవల కాలం చెందడంతో టిడిపి నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మన్నవను పరామర్శించారు. మంగళవారం జనతాపేటలోని మన్నవ నివాసానికి టిడిపి నేతలు వెళ్లారు. మన్నవతో చేజర్ల మాట్లాడారు. మన్నవ సతీమణి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. చేజర్ల వెంట టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ఎస్.కె.రసూల్, ఇంటూరి విజయ్, గొట్టిపాటి రాము తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వింజమూరు, ఆగస్ట్ 1ప్రభాతవార్త: జాతీయ కీటకజనిత వ్యాధుల నియంత్రణా కార్యక్రమంలో భాగంగా మారుతున్న వాతావరణ పరిస్థితులకనుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సిహెచ్‌సి వైద్యులు గున్నం మదన్‌మోహన్‌రెడ్డి సూచించారు. ప్రధానంగా దోమకాటు వలన వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. మలేరియా వ్యాధి అనాపిలిస్ ఆడ దోమ ద్వారా , డెంగ్యూ, చికున్‌గున్యా వ్యాధులు ఎడిస్ అనే ఆడదోమ ద్వారా , ఫైలేరియా వ్యాధి క్యూలెక్స్ దోమ ద్వారా , జపనీస్ ఎన్స్‌ఫైలెటీస్ పిల్లలో వచ్చే మెదడువాపు వ్యాధి సంక్రమిస్తాయన్నారు. వీటిని నివారించేందుకు మూడు పద్ధతులు అనుసరించాలన్నారు. దోమల పుట్టకుండా అదుపుచేయడం, దోమలు కుట్టకుండా చూసుకోవడం , దోమకాటుకు గురయితే సరైన మందులు వాడడం ముఖ్యమైనవన్నారు. ఇందులో భాగంగా ప్రతి శుక్రవారం ఆశకార్యకర్తలు సమన్వయంతో ఫ్రైడే డ్రైడే ద్వారా ప్రజలకు సీజనల్ వ్యాధులను తెలియజేస్తున్నారన్నారు. దోమల నిల్వ నీటిలోనే గుడ్లు పెడతాయని, ఈ గుడ్లు 8నుండి10రోజుల్లో పెద్ద దోమలుగా పెరుగుతాయన్నారు. కావున వారానికి ఒకసారి నిల్వ నీటిని పారబోయడం ద్వారా దోమలను అరికట్టవచ్చన్నారు. శుభ్రమైన మంచినీటిని తాగడం, ఫ్లూ లక్షణాలు కనిపిస్తే వైద్యపరిక్షలు చేయించుకోవాలన్నారు.

# 2న మంత్రిచే నరుకూరులో అధికారులతో సమీక్షా సమావేశం

తోటపల్లిగూడూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త రాష్ట్ర వ్యవసాయసహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బుధవారం మండల స్థాయి అధికారులతో ప్రధానంగా రెవెన్యూ సమస్యల పరిష్కారంపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల వైకాపా కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ తెలిపారు. నరుకూరు రిషి కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సమీక్షా సమావేశంపై ఎంపీడీఓ కార్యాలయం కూడా తమ ప్రకటనలో తెలియజేశారు.